క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఎం రాజ్యలక్ష్మి

కల్లూరు: వేసవికాలం దృష్ట్యా ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు కల్లూరు బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన చల్లని మినరల్ వాటర్ చలివేంద్రాన్ని బుధవారం ఆర్టీసీ సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మూడు నెలల పాటు చల్లని మినరల్ వాట్ అందించేందుకు ముందుకు వచ్చిన దాత అళ్లకుంట నరసింహారావును డీఎం అభినందించారు. కల్లూరు ప్రాంత ప్రజలు ఆర్టీసీ ఏ కార్యక్రమం చేపట్టినా తమ వంతు దాతృత్వాన్ని చటుకునేందుకు ముందుంటారని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎనుముల రుక్మిణి, నాయకులు భాగం ప్రభాకర్‌రావు, నోటి కృష్ణారెడ్డి, దయాల కిషోర్‌దత్, ఎనుముల రాము, ఎస్‌కే ఉస్మాన్, సాంబశివరాలు, విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

సాగు భూములకు మట్టి తరలించాలి



ఇరిగేషన్ అధికారులకు వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

వైరా: వైరా రిజర్వాయర్‌తో పాటు పలు చెరువుల్లో పూడిక తీసిన మట్టిని.. సాగు భూముల్లో తోలుకునేందుకు రైతులకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం వైరా ఇరిగేషన్ అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం మిషన్ కాకతీయ పేరుతో చెరువులు, కుంటలు పూడిక తీత పనులు నిర్వహించి రైతులు మట్టి తోలుకునేందుకు వీలు కల్పించిందని.. ప్రస్తుతం కూడా ఎకరానికి 40 ట్రిప్పులు తోలుకునేందుకు అవకాశం కల్పించాలని వినతి అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చింతనిప్పు చలపతిరావు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, మురళి, మధు, కృష్ణయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నివాళి



సురేష్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

ఏన్కూరు: మండలంలోని కేసుపల్లి గ్రామానికి చెందిన శెట్టిపల్లి సురేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ సందర్భంగా బుధవారం దశదిన కర్మ నిర్వహించగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సురేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, బొర్రా రాజశేఖర్, స్వర్ణ నరేందర్, కొప్పుల ప్రభావతి, భూక్యా లాలు, వీరు నాయక్, లచ్చిరామ్‌నాయక్, నరసింహారావు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటస్వామి సేవలు మరువలేనివి



నివాళులర్పిస్తున్న యూటీఎఫ్ నాయకులు

మధిర: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా మూడు దశాబ్దాల పాటు విశిష్ట సేవలు అందించన అమరజీవి అప్పారి వెంకటస్వామి జీవితం ఉపాధ్యాయులందరికీ ఆదర్శనీయమని తెలంగాణ యూటీఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు జీవీ నాగమల్లేశ్వరరావు అన్నారు. టీఎస్‌యూటీఎఫ్ మధిర ప్రాంతీయ కార్యాలయంలో బుధవారం ఎర్రుపాలెం మండల ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు అధ్యక్షతన వెంకటస్వామి వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెంకటస్వామి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశంలో తెలంగాణ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ లక్ష్మణరావు, మధిర మండల అధ్యక్ష, కార్యదర్శులు వినోద రావు, వీరయ్య, ఎర్రుపాలెం అధ్యక్షుడు బి.నాగరాజు, మధిర ఉపాధ్యక్షుడు కస్తూరిబాయి, జీబీఎంఎస్ సంధ్యారాణి, పూర్వ జిల్లా కార్యదర్శి తాళ్లూరి ఆంజనేయులు, మీరాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నోరూరిస్తున్న హలీం..

- రంజాన్ మాసం ప్రత్యేక వంటకం
- మార్కెట్‌లో మంచి గిరాకీ



బట్టీ నుంచి హలీం తీస్తున్న దృశ్యం



హలీం..

సత్తుపల్లి: పవిత్ర రంజాన్ మాసం వచ్చిందంటే చాలు ప్రత్యేకంగా హలీంకు ఎంతో గిరాకీ ఉంటుంది. రంజాన్ మాసంలో రోజా(ఉపవాసం) ఉన్న ముస్లింలు ఇఫ్తార్ వేళల్లో తీసుకునే ఆహారానికి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటుంది. దీంతో సత్తుపల్లిలో హలీం సెంటర్లు బిజీగా మారాయి. ముస్లింలే కాకుండా ప్రతి ఒక్కరికీ దీని రుచి చూడాలని కొందరు.. కొత్తగా ట్రై చేసేవారు మరికొందరు.. ఎంతో కాలంగా దీని రుచిని ఆస్వాదించేవారు మరికొందరు హలీంకు అందరూ ప్రియులే. రంజాన్ మాసం సందర్భంగా పట్టణంలోని జ్యోతి నిలయం ఎదుట మదర్సా మసీద్‌వద్ద ఉన్న హలీం బట్టీ నిత్యం హలీం ప్రియులతో రద్దీగా మారుతుంది.

తయారీ ఇలా..

పరిశ్రభమైన మాంసం, స్వచ్ఛమైన నెయ్యి, గోధుమలు, పిస్తా, ఖాజు, బాదం, కిస్‌మిస్, మిరియాలు, లవంగాలు, యాలుకలు, గసగసాలు తదితర గరం మసాల దినుసులు వేసి సుమారు 12 గంటల పాటు ఉడికించి తయారు చేయటం దీని ప్రత్యేకత. కేవలం రంజాన్ మాసంలో మాత్రమే లభ్యమయ్యే ప్రత్యేక వంటకం ఇది.

గిరాకీ పెరిగింది..



రంజాన్ సీజన్ కావటంతో హలీం, బిర్యాని, షెవర్మా, రుమాల్ రోటీలకు బాగా కిరాకీ ఉంటుంది. రంజాన్‌మాసం పూర్తి అయ్యేవరకు చాలా మంది వస్తుంటారు. స్థానికులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా ఇక్కడికి వచ్చి హలీం తినేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.

– ఎస్‌కె నాగుల్‌మీరా, సత్తుపల్లి

ఎంతో రుచికరంగా..



రంజాన్ నెలలో లభించే హలీం ఎంతో రుచికరంగా ఉంటుంది. రంజాన్ మాసం ప్రారంభం నుంచి ఇక్కడ హలీం తింటున్న. ఇతర వంటకాలు కూడా ఇక్కడ లభిస్తుండటం చాలా సంతోషంగా ఉంది. అందరికి అందుబాటులో ఉండటంతో ఆసక్తి పెరిగింది.

– గులాం మతిన్, సత్తుపల్లి

పకడ్బందీగా తనిఖీలు చేయాలి



మధిర: వాహనాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

మధిర: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో ఏర్పాటుచేసిన చెక్‌పోస్టుల్లో తనిఖీలు పకడ్బందీగా చేయాలని ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారి శ్రీనివాసరావు ఆదేశించారు. బుధవారం మధిర మండలం రాయపట్నం వద్ద ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర చెక్ పోస్టును ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి వాహనాన్ని తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు. ఎన్నికల నిబంధన ప్రకారం రూ.50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకొని వెళ్లకూడదని ఆయన సూచించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు కూడా తనిఖీ సిబ్బందికి సహకరించాలన్నారు. అదేవిధంగా చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహించే సిబ్బందికి మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.

గంగారం రింగ్ సెంటర్ వద్ద..



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు, కేంద్ర బలగాలు

సత్తుపల్లి: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సత్తుపల్లిలోని గంగారం రింగ్ సెంటర్ వద్ద అంతర్రాష్ట్ర చెక్ పోస్టు ఏర్పాటు చేయగా.. స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలతో కలిసి బుధవారం విస్తృతంగా వాహనాలు తనిఖీ చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.

మంత్రిని కలిసిన నాయకులు



మంత్రితో మాట్లాడుతున్న మధిర నాయకులు

మధిరరూరల్: రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖను వరంగల్‌లో బుధవారం మధిరకు చెందిన భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు టీవీ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. గతంలో వారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కొండా సురేఖతో కలిసి పనిచేశారు. ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రిని కలిసినట్లు విలేకరులకు తెలిపారు.

ఆవిష్కార్-2024 పోస్టర్లు ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

కొణిజర్ల: తనికెళ్ల సమీపంలో గల విజయ ఇంజనీరింగ్ కళాశాలలో ఏప్రిల్ 3, 4 తేదీల్లో జాతీయ స్థాయి టెక్నికల్, కల్చరల్ ఫెస్ట్ ఆవిష్కార్-2024 నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్ కుమార్, వైస్ చైర్మన్ పారుపల్లి విజయలక్ష్మి తెలిపారు. బుధవారం ఇందుకు సంబంధించిన పోస్టర్లను వారితో పాటుగా.. డైరెక్టర్లు పారుపల్లి శ్రీకవిత, లీడర్స్ ఫర్ ఇండియా ఆర్గనైజేషన్ సీఈఓ ఎర్ర మానీష్‌లతో ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జాన్‌బాబు, ప్రోగ్రామ్ కన్వీనర్ డాక్టర్ చిన్నయ్య, కోకన్వీనర్లు డాక్టర్ ఆయేషా తరుణమ్, డాక్టర్ శ్రీనివాసరావు, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

కారేపల్లి: కారేపల్లి సహకార పరపతి సంఘం (సొసైటీ) డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరాడు. బుధవారం వైరాలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి రోశయ్య పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ జిల్లా నాయకుడు బానోత్ రామ్మూర్తినాయక్, కాంగ్రెస్ పార్టీ బీసీసెల్ మండల అధ్యక్షుడు బోళ్ల రమేష్, రాజేష్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ నాయకుడి జన్మదిన వేడుకలు

మధిర: యూత్ కాంగ్రెస్ మధిర నియోజకవర్గ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీ యూత్ అధ్యక్షుడు కందుల పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎంపీపీ, మధిర మున్సిపాలిటీ 21వార్డు కౌన్సిలర్ లక్ష్మి రమేష్‌లు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ఆనంద్, మణికంఠ, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవం



కుర్నవల్లిలో ప్రతిష్ఠా మహోత్సవాలకు హాజరైన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి



కుర్నవల్లిలో ప్రతిష్ఠించిన 43 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహం

తల్లాడ: మండలంలోని కుర్నవల్లి గ్రామంలో బుధవారం వైభవోపేతంగా వేంకటాచలపతి దేవాలయం వద్ద 43 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహం, విఘ్నేశ్వర విగ్రహాలు ప్రతిష్ఠాపన, బొడ్రాయి ప్రతిష్ఠా మహోత్సవం జరిగింది. ఉదయం నుంచి ఆలయం వద్ద అధానుల రవికుమార్ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠాపన కనుల పండువగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య మహోత్సవం నిర్వహించగా.. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం చేశారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, సీపీఎం రాష్ట్ర నాయకుడు పోతనేని సుదర్శన్‌రావు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీమహాలక్ష్మి అమ్మవారి కల్యాణం

ముదిగొండ: మండలంలోని కమలాపురం శ్రీ అంకమ్మ దేవాలయంలో శ్రీమహాలక్ష్మి అమ్మవారి కల్యాణం బుధవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. అర్చకులు పురాణం శరణ్‌శర్మ, సురేష్‌వర్మ ఆధ్వర్యాన కల్యాణం నిర్వహించగా.. కమలాపురం, అయ్యగారిపల్లితో పాటు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో హాజయ్యారు. అలాగే, కమలాపురం, అయ్యగారిపల్లి నుంచి ప్రభలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు.




అమ్మవారి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు



కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

పాత్రికేయుడికి నివాళి

ముదిగొండ: ముదిగొండకు చెందిన పాత్రికేయుడు ఉప్పు కోటేశ్వరరావు(43) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. ఆయన మృతిపై పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మృతదేహం వద్ద నివాళులర్పించారు. అలాగే, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు.



కోటేశ్వరరావు (ఫైల్)

పంట నష్టపరిహారం చెల్లించాలి



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న జెడ్పీచైర్మన్ కమల్‌రాజు, తదితరులు

బోనకల్: రైతాంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య దోరణి వీడాలని, నీరందక ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని జెడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఆళ్లపాడు, బోనకల్ గ్రామాల్లో ఎండిపోయిన మొక్కజొన్న పంటలను బుధవారం రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తమ బాధలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వేలాది రూపాయిలు పెట్టుబడి పెట్టి పండించిన పంట చేతికందే సమయంలో నీరందక ఎండిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు. దీంతో కమల్‌రాజ్ మాట్లాడుతూ.. కళ్లముందే పంటలు ఎండిపోతుంటే అధికారులు, మంత్రులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. తక్షణమే పంటనష్టం అంచనావేసి నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బందం శ్రీనివాసరావు, రైతు నాయకులు వేమూరి ప్రసాద్, జంగా రవి, యార్లగడ్డ నరసింహారావు, పారా ప్రసాద్, గద్దల వెంకటేశ్వర్లు, మోదుగుల నాగేశ్వరరావు, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

కనీస సౌకర్యాలు కల్పించాలి



కూలీలతో మాట్లాడుతున్న బీకేఎంయూ వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ



సత్తుపల్లిటౌన్: మాట్లాడుతున్న తిమ్మిడి హనుమంతురావు

సత్తుపల్లిరూరల్/సత్తుపల్లిటౌన్: జాతీయ ఉపాధిహామీలో పని చేస్తున్న కూలీలకు పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని బీకేఎంయూ వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐపీకేఎంఎస్) జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతురావు, జిల్లా అధ్యక్షుడు రేపాకుల శివలింగం డిమాండ్ చేశారు. బుధవారం సత్తుపల్లి మండలం రామానగరంలో జరిగిన ఉపాధికూలీల మహాసభలో, అదే విధంగా స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గత సంవత్సర కాలం నుంచి జాతీయ ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు బిల్లులు చెల్లించటం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధిహామీ పథకాన్ని మోదీ ప్రభుత్వం తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కూలీలకు సరైన వేతనం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. వేసవిలో పని చేసే ఉపాధిహామీ కూలీలకు సరైన వసతులు కల్పించటం లేదని, కనీస వేతన చట్టం ప్రకారం రూ.600వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. వేసవి అలవెన్సులు ఇవ్వాలని, గడ్డపలుగు రూ.10 ఇవ్వాలని, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలని, కూలీ వారంవారం చెల్లించాలన్నారు. అనంతరం ఉపాధిహామీ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా కేసుప్రభు ముత్యాలు, కార్యదర్శిగా దండు అప్పారావులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాట్రాల వెంకటరామయ్య, రాజులపాటి సత్యనారాయణ, కొండ కాంతయ్య, కందుకూరు శ్రీనివాసరావు, వజ్రమ్మ, నల్లబెల్లి సంపూర్ణ, జల్లి బుచ్చమ్మ, దండు అప్పారావు, పుల్లయ్య, తోట నాగేశ్వరరావు గంటా శ్రీనివాసరావు, లాజర్, మంగన్న, వెంకటేష్, సురేష్, కృష్ణ పాల్గొన్నారు.

భ్రూణ హత్యలు పెరుగుతున్నాయి..



మాట్లాడుతున్న పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి శిరోమణి

సత్తుపల్లి: రాష్ట్రంలో రోజురోజుకు భ్రూణహత్యలు జరుగుతున్నాయని ప్రగతిశీల మహిళా సంఘం(పీఓడబ్ల్యూ) రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ శిరోమణి అన్నారు. బుధవారం స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో జిల్లా అధ్యక్షురాలు గోకినేపల్లి లలిత అధ్యక్షతన నిర్వహించిన ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. భ్రూణ హత్యలు నివారించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో డబ్బుల కోసం యాజమాన్యం ఆడపిల్ల అని తెలియగానే కుటుంబ సభ్యులు సహకారంతో తల్లి కడుపులోనే పసిగుడ్డును చిదివేస్తున్నారన్నారు. వీటిని ప్రశ్నించే వారిని బెదిరింపులకు గురి చేస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. భ్రూణ హత్యలు చేయిస్తున్న, చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మంగతాయి, జిల్లా ఉపాధ్యక్షురాలు ఝాన్సీ, జిల్లా సహాయ కార్యదర్శి శోభ, కోశాధికారి పుల్లమ్మ, జిల్లా నాయకులు కోటమ్మ, పరిమళ, వెంకటనర్సమ్మ, సరోజిని, సత్యవతి, లలిత తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ సేవలు వినియోగించుకోవాలి



ఫిజియోథెరపీ చేస్తున్న వైద్యురాలు వసంత

చింతకాని: దివ్యాంగ పిల్లల కోసం నిర్వహించే ఫిజియోథెరపీ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఫిజియోథెరపిస్ట్ వల్లూరి వసంత తెలిపారు. మండలంలోని లచ్చగూడెం ఉన్నత పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ సహకారంతో మండల విద్యాశాఖాధికారి పర్యవేక్షణలో ప్రత్యేక అవసరాలు కల్గిన దివ్యాంగ పిల్లలకు బుధవారం వైద్య సేవలు అందించారు. మండలంలో పాక్షిక పక్షవాతం, ఇతర శారీరక అంగవైకల్యం కల్గిన పిల్లలకు ఉచితంగా ప్రత్యేకంగా ఫిజియోథెరపీ సేవలను అందజేస్తున్నట్లు తెలిపారు. దీంతో పిల్లల్లో పరిపక్వత కనబడుతుందన్నారు. పాక్షిక అంగవైకల్యం కల్గిన పిల్లలకు అవసరమైన సహాయ పరికరాలను అందజేయటం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క దివ్యాంగుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీలు కేఎస్ కృష్ణారావు, భూక్యా దస్లీ, భవిత కేంద్రం సంరక్షురాలు అరికొట్ల లలితకుమారి, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉపాధిహామీ సామాజిక తనిఖీ

పంచాయతీ కార్యదర్శులకు రూ.60వేల జరిమానా



మాట్లాడుతున్న ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీ శ్రీదేవి

కారేపల్లి: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గత 2రోజులుగా నిర్వహించిన ఉపాధిహామీ పథకం పనులపై 15వ విడుత సామాజిక తనిఖీలు బుధవారంతో ముగిశాయి. డీఆర్‌డీఏ ఏపీడీ బి.శిరిష పర్యవేక్షణలో సిబ్బంది బహిరంగ విచారణ చేపట్టారు. పనుల నిర్వహణలో లోపం ఉన్న పలువురు పంచాయతీ కార్యదర్శులకు రూ.60వేలు జరిమానా విధించినట్లు ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీ శ్రీదేవి తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా పూర్తి సాంకేతిక పరిజ్ఞానంలో ఈ పథకాన్ని కొనసాగిస్తుండడం వల్ల ఎటువంటి లోపాలకు అవకాశం లేకుండా పోయిందన్నారు. చిన్న, చిన్న పొరపాట్లు జరిగిన చోట్ల సరిదిద్దుకోవాలని సంబంధిత భాధ్యులకు సూచించినట్లు పేర్కొన్నారు.

కొన్ని చోట్ల పనుల్లో ఎక్కువ ఖర్చులు చూపించడంతో రూ.90,774లను తిరిగి చెల్లించాలని నోటీసులు జారీ చేశామన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఎంపీఓ పర్వీన్ కైసర్, ఏపీఓ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.